'పోలవరం పోరుకేక'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - వీరవాసరం

పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో సిపిఎం విస్తృత సమావేశం బొర్రా ఆలమహారాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఈ నెల 20 నుండి నిర్వహించే పోలవరం పోరుకేకకు ప్రతిఒక్కరూ మద్దతు తెలపాలన్నారు. ఈ నెల 27వ తేదీన ఏలూరులో నిర్వహించే కార్యక్రమంలో మండలం నుండి పెద్దఎత్తున పాల్గొనాలన్నారు. అనంతరం గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ పోతుల మృత్యుంజయ, కేతా జ్యోతిబసు, యాళ్లబండి నారాయణమూర్తి, లింగం సత్యనారాయణ, బొబ్బనపల్లి సూర్యచంద్రరావు, రెడ్డి రామారావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు సిఎం జగన్ ఇచ్చిన

హామీలు అమలు చేయాలి

కలెక్టరేట్ వద్ద వచ్చేనెల 10న 36 గంటల నిరసన

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అందించాలి

అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జాన్సీలక్ష్మీ

మాట్లాడుతున్న జాన్సీలక్ష్మి

ప్రజాశక్తి - భీమవరం

అంగన్‌వాడీ ఉద్యోగులకు తెలంగాణ కంటే ఎక్కువ జీతం ఇస్తామని సిఎం జగన్ ఇచ్చిన హామీని అమలు చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.జాన్సీలక్ష్మి డిమాండ్ చేశారు. ముఖ్యంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీ ఉద్యోగులకు గ్రాడ్యుటీ అందించాలని పేర్కొన్నారు. ఈ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ భీమవరం కలెక్టరేట్ వద్ద జులై 10, 11 తేదీల్లో 36 గంటల నిర్వహించే ధర్నాకు అంగన్‌వాడీలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్సీలక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద పెద్ద ఎత్తున 36 గంటల నిరసన కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. సిఎం జగన్ తెలంగాణ కంటే రూ.వెయ్యి అదనంగా ఇస్తానని ప్రకటించి నాలుగేళ్లు పూర్తయినప్పటికీ ఇప్పటివరకూ అమలు చేయలేదని విమర్శించారు. రోజుకో యాప్‌పెట్టి విపరీతమైన పనిభారాన్ని, మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని, నాసిరకం ఫోన్లు ఇచ్చి వాటి ద్వారా పనిచేయాలని ఒత్తిడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు అంగన్‌వాడీ ఉద్యోగులకు గ్రాడ్యూటీ వర్తిస్తుందని ఇచ్చిన తీర్పును ఉదహరిస్తూ ఇటీవల కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిన విషయాన్ని గుర్తు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం ఐసిడిఎస్‌కి నిధులు తగ్గిస్తూ ప్రయివేటుపరం చేయాలని ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు. తొమ్మిదేళ్ల కాలంలో కార్పొరేట్లకు వేలాది కోట్ల రూపాయలు రుణమాఫీలు చేసి స్కీమ్ ఉద్యోగులకు పైసా కూడా జీతం పెంచకపోవడం దారుణమన్నారు. అంగన్వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై మార్చి 20వ తేదీన చలో విజయవాడ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి వాయిదాలు వేసి ఇప్పటివరకూ చర్చించకపోవడాన్ని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రశ్నించారు. జిల్లా అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారన్నారు. అంగన్‌వాడీ సెంటర్ల పర్యవేక్షణ కోసం ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అంగన్వాడీ ఉద్యోగులను ఇతర పనులకు అప్పగించరాదని, జీతాలు ప్రతినెలా సక్రమంగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ఎమ్‌డి హసీనా మాట్లాడుతూ మొదటివారంలో ప్రాజెక్టు సమావేశాలు తప్పనిసరిగా జరపాలని, హెల్పర్లు కూడా మూడు నెలలకు ఒకసారి సమావేశాలు పెట్టాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన సరుకులను ప్రతినెల క్రమం తప్పకుండా సెంటర్లకు సరఫరా చేయాలని, పాలు, గుడ్లు సక్రమంగా సరఫరా చేయకపోవడం వల్ల వస్తున్న ఇబ్బందులు అంగన్వాడీ ఉద్యోగులపై తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు వైట్ల రాణి, మహాలక్ష్మి, శ్యామల, ఉమాదేవి, సత్యవతి, విజయలక్ష్మి, సత్యవాణి, దుర్గ, దీన, ప్రభ, అనురాధ, జిల్లాలోని ఏడు ప్రాజెక్టుల అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్ల నాణ్యత తనిఖీ

ప్రజాశక్తి వార్తకు ఐసిడిఎస్ పీడీ సుజాతరాణి స్పందన

ప్రజాశక్తి - భీమవరం

వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు నాణ్యతతో లబ్ధిదారులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి సాధికారిత అధికారి బి.సుజాతరాణి తెలిపారు. ఈనెల 17న 'పథకాలు భళా.. నాణ్యత డొల్ల' పేరున ప్రజాశక్తి పత్రికలో కథనం ప్రచురితమైంది. నాణ్యత కొరవడిన అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు అందించే ఆహారపదార్థాల్లో వేరుశనగ, చిక్కీలు, ఖర్జూరం, బెల్లంలో పురుగులు, పాచిపట్టిన ఇసుక, ముక్కిపోయిన గోధుమ పిండి, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకాలపై అధికారుల పర్యవేక్షణ కొరవడిందని ప్రజాశక్తిలో ప్రచురితమైంది. ఈ నేపధ్యంలో జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు స్పందించారు. ప్రతినెల అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న ఈ కిట్ల నాణ్యత విషయంపై ఉన్నత కమిటీ ద్వారా గోడౌన్‌లో తనిఖీలు నిర్వహించామని ఐసిడిఎస్ పీడీ సుజాత రాణి తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో స్టాకు నాణ్యతను పరిశీలించి దించుకోవాలని అంగన్‌వాడీలకు సూచించామని పేర్కొన్నారు. కిట్ల నాణ్యతలో లోపాలు జరిగితే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సహకార సంఘాల నిర్వీర్యానికి కుట్ర

అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రామయ్య

డిసిసిబి వద్ద ఉమ్మడి పశ్చిమ జిల్లా కమిటీ ఆధ్వర్యాన సొసైటీ ఉద్యోగులు మహాధర్నా

మహాధర్నాలో పాల్గొన్న ఉద్యోగులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలను విడనాడకపోతే ఉద్యోగులంతా సంఘటితంగా ప్రతిఘటిస్తామని రాష్ట్ర అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు తోట వెంకట్రామయ్య హెచ్చరించారు. సోమవారం స్థానిక జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ వద్ద ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సొసైటీ ఉద్యోగులు మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుండి వందలాది మంది ఉద్యోగులు హాజరయ్యారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఏసిఎస్‌లో రైతు భరోసా కేంద్రాల విలీనాన్ని నిలిపివేయాలని, పిఏసిఎస్‌లలో 50 శాతం వాటాను ప్రయివేటు వ్యక్తులకు ఇచ్చే ఆలోచన ఉపసంహరించుకోవాలని, వేతన సవరణ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన వెంకటరామయ్య మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడుతున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను నిర్వీర్యం చేసేలా జగన్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని విమర్శించారు. సహకార సంఘాల్లో 50శాతం వాటాలను ప్రయివేటు వ్యక్తులకు, కంపెనీలకు ఇస్తూ 1964 చట్టానికి చేసిన సవరణను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు సహకార సంఘాలను పటిష్టం చేస్తామని వాగ్దానం చేసిన సిఎం జగన్ ప్రస్తుతం సహకార సంఘాలని ప్రయివేటీకరణ చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ చట్ట సవరణ ప్రకారం 50 శాతం షేర్లను బయట వ్యక్తులకు, సంస్థలకు అమ్మే ప్రయత్నాన్ని విరమించుకోవాలని, చట్ట సవరణను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అదే చట్టసవరణలో రైతు భరోసా కేంద్రాలను సహకార సంఘాల్లో విలీనంపై తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిఒ 36, 90 ప్రకారం వేతనాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాడ్యుటీని గ్రాడ్యుటీ చట్ట ప్రకారం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. హెచ్ఆర్ పాలసీలో లోటుపాట్లు సరిచేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సొసైటీ ఉద్యోగులకు వేతన సవరణ డిసిసిబి ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక కమిటీ ద్వారా ప్రతీ ఐదేళ్లకు ఒకసారి చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్, ఏలూరు జిల్లా అధ్యక్షులు కెవిపి.సత్యనారాయణ, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు పి.విజయభాస్కర్, తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు టి.గంగరాజు మాట్లాడుతూ పిఏసిఎస్‌లను ప్రయివేటు వ్యక్తులకు, సంస్థలకు అమ్ముకునే ప్రయత్నాలను విరమించాలని డిమాండ్ చేశారు. జిఒ 36 ప్రకారం వేతనాలను ఇతర బెనిఫిట్లను వెంటనే అమలు చేయాలని కోరారు. 2019 నుండి కొత్త వేతన సవరణ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఉద్యోగ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. డిసిసిబి వెంటనే కల్పించుకున్న ఆర్థికంగా వడ్డీ రాయితీ వెంటనే సర్దుబాటు చేయాలని, 2010-11 నుండి నేటి వరకూ 13 సంవత్సరాల క్రితం సహకార సంఘాల ధనంపై రావాల్సిన ఆరు శాతం డివిడెంట్ లేదా వడ్డీ వెంటనే చెల్లించాలన్నారు. ధర్నా అనంతరం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డిజిఎంకు వినతి అందించారు. ఈ ధర్నాకు ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు. యూనియన్ నాయకులు పికె.కృష్ణశాస్త్రి, ఎం.పెద్దిరాజు, పివి.నరసింహరాజు, పి.శ్రీనివాస రావు, సోని, పి.సుబ్బారావు, జి.వీరయ్య, వై.సర్వేశ్వర రావు, భీమేశ్వరరావు, నాయకత్వం వహించారు.

విద్యుత్ భారాలపై ఉద్యమించాలి

వామపక్ష నాయకుల పిలుపు

ప్రజాశక్తి - భీమవరం

సామాన్యులను దోచి కార్పొరేట్లు జేబులు నింపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ భారాలు వేసే విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కొనాల భీమారావు , సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్ పిలుపునిచ్చారు. సోమవారం సిపిఎం కార్యాలయంలో వామపక్షాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం భీమవరం పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు అధ్యక్షత వహించారు. అనంతరం భీమారావు, గోపాలన్ మాట్లాడుతూ దొడ్డిదారిన విద్యుత్ ఛార్జీలు పెంచారని, స్మార్ట్ మీటర్లతో ప్రజలపై మరింత భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపును ఉపసంహరించాలని, విద్యుత్ కోతలు అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న వామపక్షాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 26న స్థానిక ఎంఎల్ఎలకు పెంచిన విద్యుత్ ఛార్జీలు ఉపసంహరించి నిరంతరాయంగా కరెంటు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 30న విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద ఆందోళన చేపడుతున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు దండు శ్రీనివాసరాజు, సిపిఐ నాయకులు సిహెచ్.రంగారావు, ఎం.సీతారాం ప్రసాద్, సిపిఎం నాయకులు ఎం.వైకుంఠరావు పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన కిక్కిస తొలగింపు : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

బొండాడ డ్రెయిన్‌లో కిక్కిస తొలగింపునకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. బొండాడ డ్రెయిన్ ప్రాంతంలోని సుమారు 350 ఎకరాల ఆయకట్టు రైతులు ఈ డ్రెయిన్ బ్యాక్‌వాటర్ కారణంగా వరి సాగుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్న విషయం ఇటీవల జిల్లా వ్యవసాయదారుల సలహా మండలి సమావేశంలో కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిలో భాగంగా సోమవారం కలెక్టర్ స్వయంగా బొండాడ డ్రెయిన్‌ను పరిశీలించి అధికారులకు పలు సలహాలిచ్చారు. ఇటీవల గుర్రపుడెక్క తొలగింపునకు రసాయనాలు పిచికారీ చేయించినప్పటికీ కిక్కిస, గుర్రపు డెక్కతో పేనవేసుకుపోవడంతో చనిపోయిన గుర్రపు డెక్క తొలగింపునకు ప్రయోజనం లేకుండా ఉందన్నారు. కిక్కిస బలంగా నాటుకుపోవడంతో నీటి ప్రవాహానికి అడ్డుతగులుతూ బ్యాక్ వాటర్ పంట పొలాల్లోకి వస్తుందన్నారు. ఖరీఫ్ నాట్లు ప్రారంభానికి ముందుగానే సమస్యను శాశ్వితంగా పరిష్కరించాలని ఆదేశించారు. సమస్య శాశ్వత పరిష్కారానికి అవసరమైన చర్యలకు వ్యవసాయ శాఖ స్థానిక రైతులతో సమావేశం నిర్వహించి పూర్తిస్థాయి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట నీటి వనరుల శాఖ డిఇ టి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ రవికుమార్ ఉన్నారు.

చించినాడలో కొనసాగిన నిరసన దీక్షలు

దీక్షలో పాల్గొన్న వివిధ ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి - యలమంచిలి

మండలంలోని చించినాడ లంక భూముల కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు సోమవారం నాటికి 14వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో డివైఎఫ్ఐ, కెవిపిఎస్, ఐద్వా రైతు సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా నాయకులు సరిపల్లి జయప్రభ మాట్లాడుతూ పేదలకు న్యాయం చేయాలని అడిగినందుకు మహిళలని కూడా చూడకుండా పోలీసులు విచక్షణారహితంగా దాడి చేయడంతో మహిళలు సైతం ఆస్పత్రిలో చేరాల్సిన పరిస్థితి వచ్చిందని, ఇది ప్రభుత్వ దుర్మార్గపు చర్యగా భావిస్తున్నామని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ ఈ నిరసనలకు ఐద్వా పూర్తి మద్దతిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెల్లుబోయిన వడ్డీకాసులు, తెన్నేటి స్టాలిన్, విప్పర్తి నన్ని, తాడి ఉదయ్ కుమార్, శెట్టిమి భాస్కరరావు, పల్లేరు వెంకటస్వామి, భారతుల రాజేష్, కానేటి ప్రియాంక పాల్గొన్నారు.

స్పందన సమస్యలు సకాలంలో పరిష్కరించాలి : కలెక్టర్

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

స్పందనలో వచ్చిన సమస్యలు సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 178 వినతులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. స్పందనలో అందిన అర్జీలను రీఓపెన్ కాకుండా స్పష్టతతో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.కృష్ణవేణి, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ డి.అఖిల, జిల్లా పంచాయతీ అధికారి జివికె.మల్లికార్జున రావు, జిఎస్ డబ్ల్యూఎ కెసిహెచ్.అప్పారావు, డిఎస్‌పి బి.శ్రీనాథ్ పాల్గొన్నారు.

నూరు శాతం సంతృప్తి చెందేలా పరిష్కరించాలి

జగనన్నకు చెబుదాం ద్వారా అందిన పిటీషన్లకు నూరు శాతం సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతి చెప్పారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఎక్కువగా మత్స్య శాఖ, పోలీస్ శాఖలకు సంబంధించిన పిటిషన్లు అందుతున్నాయని, పూర్తి నాణ్యతతో కూడిన పరిష్కారాన్ని చూపాలన్నారు.

ఆరోగ్య మిత్రకు ప్రశంసా పత్రం, నగదు బహుమతి అందజేత

జిల్లాలోని వివిధ హాస్పిటల్స్‌లో ఆరోగ్యశ్రీ ద్వారా సేవలందించేందుకు నియమించిన ఆరోగ్య మిత్రల పనితీరులో ఉత్తమ పనితీరు కనబర్చిన వారికి ప్రతి నెలా ఒకరిని ఎంపికచేసి ప్రశంసా పత్రం, ఐదు వేల రూపాయల చెక్కును ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా అందచేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఏప్రిల్ నెలలకు సంబంధించి భీమవరం జ్ఞానానంద కంటి హాస్పిటల్‌లో పనిచేస్తున్న షేక్ రసూల్‌ను ఎంపిక చేశారు. సోమవారం జరిగిన సమావేశంలో షేక్ రసూల్‌కు జిల్లా కలెక్టరు ప్రశాంతి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని, రూ.5 వేల చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ ఆంద్రూస్, అధికారులు పాల్గొన్నారు.



నరసాపురంలో సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నేతలు

'చేనేత'కు చేయూతనివ్వండి

భీమవరంలో..

ప్రజాశక్తి - భీమవరం

ఆకలి చావులు, ఆత్మహత్యలతో కొట్టు మిట్టాడుతున్న నేత కార్మికులను ఆదుకుని చేనేత రంగానికి ఊపిరిపోయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. ఎపి చేనేత కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ స్పందనలోడిఆర్ఒ కె.కృష్ణవేణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భీమరావు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తరువాత చేనేత రంగంపైనే కోట్లాది మంది ఆధారపడి ఉన్నారని, వీరికి పనుల్లేక, ఉపాధి లేక ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడుగడుగునా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగంపై వివక్ష చూపుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.200 కోట్లు మాత్రమే బడ్జెట్‌లో కేటాయించి చేతులు దులుపుకున్నారన్నారు. 11 రకాల వస్త్రాలపై రిజర్వేషన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలే అధికారికంగా చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలను ఆదుకోవాలని, విద్యా సంస్థలతో సహా అన్ని ప్రభుత్వ సంస్థల్లో చేనేత వస్త్రాలనే వినియోగించాలని, నూలు, పట్టు, జరీ, రంగులు, రసాయనాల ధరలు 2021 నాటి స్థాయికి తగ్గించాలని కోరారు. చేనేత సహకార సంఘాలకు చెల్లించాల్సిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, కార్మిక కుటుంబానికి మూడు సెంట్లు ఇంటి స్థలం కేటాయించి ప్రభుత్వమే ఇల్లు, షెడ్డు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.

నరసాపురం టౌన్ : చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, వీవర్స్ యూనిటెడ్ ఫ్రంట్ జిల్లా కన్వీనర్ కనకం వరప్రసాద్ డిమాండ్ చేశారు. చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ సూర్య తేజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన జాతీయ ఉద్యమంలో చారిత్రక పాత్ర నిర్వహించిన మానవ సమాజానికి నాగరికతను అందించిన చేనేత వృత్తి నేడు కష్టాల కడలిలో చిక్కుకొని విలవిల్లాడుతోందన్నారు. ఉద్యమం ద్వారా సాధించుకున్న చేనేతకు 11 రకాల వస్త్రాల రిజర్వేషన్ చట్టాన్ని సక్రమంగా అమలు జరపకుండా, ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోకుండా చేనేత కార్మికులను ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో రూ.25 వేల కోట్లు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బూడిద జోగేశ్వరరావు, వాసా రామలింగం, గుడిమెట్ల సుబ్బారావు, వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీరక ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రతి గ్రామాన్నీ అభివృద్ధి చేస్తున్నాం : ఎంఎల్ఎ

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ గ్రంథి శ్రీనివాస్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా పని చేస్తున్నామని, ప్రతి గ్రామాన్నీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. సోమవారం చినఅమిరం, ఎల్‌విఎన్.పురం గ్రామాల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ముందుగా చినఅమిరం గ్రామంలో రూ.21. 30 లక్షలతో కొత్తపేటలో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను, రూ.20 లక్షలతో చినఅమిరం బిసి ఏరియాలో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ఎంఎల్ఎ ప్రారంభించారు. అనంతరం ఎల్‌విఎన్.పురం గ్రామంలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించి మీడియాతో మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్గంలోని భీమవరం, వీరవాసరం మండలాలతో పాటుగా భీమవరం పట్టణాన్ని కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా గ్రామాలను అనుసంధానం చేసే యనమదుర్రు డ్రెయిన్‌పై ఉన్న వంతెనలకు త్వరలోనే అప్రోచ్ రోడ్లను నిర్మిస్తామన్నారు. జలజీవన్ మిషన్ పథకంలో భీమవరం మండలం, వీరవాసరం మండలానికి సంబంధించి సుమారుగా రూ.21 కోట్ల నిధులతో జలజీవన్ మిషన్ పథకంలో ప్రతి గ్రామానికి పూర్తిస్థాయిలో తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయడంతో పాటుగా మద్దతు ధర కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

యలమంచిలి ఎంఇఒగా వెంకట రామకృష్ణంరాజు

ఎంఇఒకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న యుటిఎఫ్ నేతలు

ప్రజాశక్తి - యలమంచిలి

యలమంచిలి మండల విద్యాశాఖ అధికారిగా కనుమూరి వెంకట రామకృష్ణంరాజు సోమవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల నాయకులు, పలువురు ఉపాధ్యాయులు రామకృష్ణంరాజుకు స్వాగతం పలికారు. హైస్కూల్ ప్రధానో పాధ్యాయులుగా పది రోజుల క్రితం ఉద్యోగోన్నతి పొంది మరలా ఆదివారం ఏలూరులో జరిగిన ఎంఇఒ కౌన్సెలింగ్‌లో యలమంచిలి మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. సుదీర్ఘకాలం పాటు పూలపల్లి అప్పర్ ప్రైమరీ, అనంతరం అప్ గ్రేడెడ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా పని చేసి లంకలకోడేరు హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ప్రధానోపాధ్యాయునిగా ఉద్యోగోన్నతి పొంది వీరవాసరం మండలం దుసనపూడి హైస్కూల్లో విధులు నిర్వహిస్తూ ఇప్పుడు మండల విద్యాశాఖ అధికారిగా నియమితులయ్యారు. ఆయనకు స్వాగతం పలికిన వారిలో యుటిఎఫ్ జిల్లా నాయకులు క్రాంతి కుమార్, జెవిడి ప్రసాద్, ఉపాధ్యాయులు ఉన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలని నిరసన

నిరసన తెలుపుతున్న గాంధీనగర్ వాసులు

ప్రజాశక్తి - మొగల్తూరు

తాగు నీరందించాలని కోరుతూ శేరేపాలెం పంచాయతీ పరిధి గాంధీనగర్ వాసులు సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా గాంధీనగర్ వాసులు మాట్లాడారు. మూడు నెలలుగా అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వాటర్ టిన్నులు కొనుగోలు చేసుకోవాల్సి వస్తోందన్నారు. సుమారు నాలుగు కిలోమీటర్లు వెళ్లి మొగల్తూరులోని తాగునీరు తీసుకురావాల్సి వస్తోందన్నారు. అనంతరం స్పందనలో తహశీల్దార్ జి.అనిత కుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విల్లూరు జ్యోతి, లీల, మణమ్మ, ఉండమట్ల మెరిసి, విల్లూరు సుధారాణి, శిరోమణి, ఉండమట్ల చిన్నబాబు, నల్లి రాజు, విల్లూరి చిరంజీవి, సుగుణరావు, ప్రసాద్ ప్రసాద్ బాబు ఉన్నారు.

చేనేత బజార్లు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - పెనుమంట్ర

చేనేతలకు భరోసా కల్పించేలా రైతు బజార్లు మాదిరిగా చేనేత బజార్లు ఏర్పాటు చేయాలని జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర యువజన అధ్యక్షుడు అల్లాడ సూర్య భాస్కరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవాలని, చేనేతలకు భరోసా కల్పించేలా రైతు బజార్లుగా చేనేత బజార్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

దిశా యాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తున్న సిబ్బంది

దిశా యాప్‌పై అవగాహనుండాలి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

మహిళలు దిశా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని పట్టణ ఎస్ఐ జెజె.ప్రసాద్ తెలిపారు. సోమవారం 6వ వార్డు పిఅండ్‌టి కాలనీలో పోలీసులు ఇంటింటికి వెళ్లి మహిళలకు దిశా యాప్ గురించి అవగాహన కల్పించారు. వారి మొబైల్ ఫోన్లో దిశా యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. ఏదైనా ఆపద సమయంలో యాప్ వినియోగించే విధానం గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం ప్రవేశపెట్టిన దిశా యాప్‌ను మహిళలు కచ్చితంగా తమ మొబైల్ ఫోన్లలో ఉంచుకోవాలన్నారు. ఈ యాప్ ఫోన్లో ఉంటే పోలీసు వారు మీ వెంట ఉన్నట్లేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ బోలెం జయభారతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు బిర్యాని ప్యాకెట్లు

ప్రజాశక్తి - ఆచంట

పెనుమంచిలి పంచాయతీ పరిధి వర్ధనపు గరువు గ్రామానికి చెందిన సిపిఎం మండల కమిటీ సభ్యులు సిర్రా నరసింహమూర్తి శాంతి మనవరాలు మేఘాస్వినీశ్రీ 6వ పుట్టినరోజు వేడుకలు ఆదివారం రాత్రి పాలకొల్లు విశ్వ మానవ వేదిక ఉచిత వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం రహదారి వెంబడి ఉన్న పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కీర్తిశ్రీ, మౌనిక, రాజేష్, సురేష్, అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలోకి టిడిపి నాయకులు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వల్లే అభివృద్ధి సాధ్యమని ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. చినమిరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కాండ్రు ఏసోబ్, తెనాలి దిలీప్‌తో పాటు మరి కొంతమంది ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో సోమవారం వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెద్దఎత్తున అభివృద్ధి జరుగుతోందన్నారు. అంతేకాకుండా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ రాజకీయ నాయకుల పట్ల ప్రజల్లో విశ్వాసం నింపిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి అందిస్తున్నారని తెలిపారు.

దోమ తెరలు వాడాలి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా తాడేపల్లిగూడెం సబ్ యూనిట్ అధికారి వైవి.లక్ష్మణరావు ఆధ్వర్యంలో సోమవారం వైద్య ఉద్యోగులు వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని 28, 29వ వార్డుల్లో ఆరోగ్య అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ దోమల నివారణ చర్యల్లో భాగంగా దోమ తెరలు వాడడం, ఇంటి కిటికీలకు, తలుపులకు జాలీలు బిగించుకోవాలన్నారు. ఇంటి లోపల, బయట నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. స్థానిక నారాయణ జూనియర్ కాలేజీ విద్యార్థులకు మలేరియాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆరోగ్య కార్యదర్శులు జి.జేబీ, చంద్రిక, ఆరోగ్య సహాయకులు ఇ.శాంతారావు పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఆకలి చావులు, ఆత్మ హత్యలతో కొట్టుమిట్టాడుతున్న నేత కార్మికులను ఆదుకుని సంక్షోభంలో ఉన్న చేనేత రంగాన్ని ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత కార్యాచరణ కమిటీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కలెక్టరేట్లో స్పందనలో చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారం కోరుతూ డిఆర్ఓ కె.కృష్ణవేణికి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోనాల మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తరువాత చేనేత రంగంలోనే కోట్లాది మంది ఆధారపడి ఉన్నారన్నారు. వీరికి పనులేక, ఉపాధి లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రూ.25 వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం 5000 కోట్లు బడ్జెట్లో చేనేతరంగానికి నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి చేనేత కార్మిక కుటుంబానికి మూడు సెంట్ల ఇంటి స్థలం కేటాయించి ప్రభుత్వమే ఇల్లు, షెడ్డు నిర్మించాలని కోనాల ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఎఐటియుసి ఏరియా కార్యదర్శి చెల్లబోయిన రంగారావు, చేతి వృత్తిదారుల సంఘం నాయకులు ఎం.సీతారాంప్రసాద్ పాల్గొన్నారు.

జల జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - కాళ్ల

కోలనపల్లి గ్రామంలో జల జీవన్ మిషన్ పథకం పనులకు డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహరాజు సోమవారం శంకుస్థాపన చేశారు. సుమారు 21.85 లక్షల రూపాయలతో 8 మీటర్లతో ఫిల్టర్ బెడ్, పైప్‌లైన్ విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పి.శిరీష విశ్వనాథరాజు, జెడ్‌పిటిసి పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, నాగరాజు, రాజు పాల్గొన్నారు.

ఆదినాథ్ భగవాన్‌కు జలాభిషేకం

ప్రజాశక్తి - కాళ్ల

పెదఅమిరం గ్రామంలో జైనుల పుణ్యక్షేత్రమైన జైనుల ప్రథమ తీర్థంకరుడైన ఆదినాథ భగవానుడు దేవాలయంలో ఏడవ వేడి కలశాలని పెదఅమిరం గ్రామస్తులు జలాభిషేకం సోమవారం నిర్వహించారు. వేడి గాలులు తగ్గాలని, వర్షం కురవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున బిందెలతో ఆదినాథ్ భగవాన్‌కు అభిషేకం నిర్వహించారు. సర్పంచి గ్రామ సర్పంచి దొక్కు సోమేశ్వరరావు ఆధ్వర్యంలో 101 కొబ్బరికాయలను కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి దొక్కు సోమేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి ఇవ్వాల సెకార్, మాజీ ఎంపిటిసి ముదునూరి రామకృష్ణంరాజు, మాజీ ఉప సర్పంచి నడింపల్లి సుబ్బరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అల్లుడిపై కిడ్నాప్ కేసు నమోదు

పెనుమంట్ర:తన కుమార్తెను, మనవడిని అల్లుడు కిడ్నాప్ చేసి పరారయ్యాడని, ఎక్కడికి తీసుకెళ్లాడో తెలిదని పూజిత తండ్రి నెగ్గిపూడి చెందిన చల్ల శ్రీనివాసరెడ్డి పెనుమంట్ర పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఎస్ఐ డి.సురేంద్ర కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నెగ్గిపూడి అమ్మ సూపర్ మార్కెట్ వీధిలో శ్రీనివాసరెడ్డి, భార్య కనకలక్ష్మితో నివాసముంటున్నారు. తన కుమార్తె పూజితకు అదే గ్రామానికి చెందిన శ్రీరామరెడ్డికి 2020లో ప్రేమ వివాహం జరిగింది. వీరికి 19 నెలల బాబు ఉన్నాడు. అల్లుడు శ్రీరామరెడ్డి హైదరాబాద్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. తరచూ భార్యా భర్తల మధ్య గొడవల నేపథ్యంలో పూజిత భర్తపై గతంలో గృహ హింస కేసు నమోదు చేసింది. అప్పటి నుంచి పుట్టింటి వద్దే ఉంటోంది. ఈ నెల 17వ తేదీన పూజిత తండ్రి పెనుగొండ మార్కెట్‌కు వచ్చే సమయంలో శ్రీరామరెడ్డి ఇంటికి వచ్చి భార్యను, అత్తను నోటికి గుడ్డలు కట్టి బయట రాకుండా తీవ్రంగా కొట్టాడు. ఆ సమయంలో ఇంటికి వచ్చిన మామపై కూడా దాడిచేశాడు. ఇంటికి తాళం వేసి బాబుతో బయటకు వెళ్లిపోయాడు. మరుసటి రోజు 18వ తేదీ అదేవిధంగా సాయంత్రం నాలుగు గంటల సమయంలో శ్రీరామరెడ్డి తిరిగి వచ్చి భార్యను తనతో పంపాలని కోరాడు. పంచాయతీ పెద్దలు పిలిపించి ఉదయాన్నే పెట్టుకుని బెదిరించి పూజితను తీసుకెళ్లిపోయాడు. తన కుమార్తెను ఎక్కడికి తీసుకెళ్లాడో తెలిదని, న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్లో తండ్రి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం తణుకు ప్రభుత్వాసుపత్రిలో శ్రీనివాసరెడ్డి, కనకలక్ష్మి చికిత్స పొందుతున్నారు. శ్రీరామరెడ్డిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99180
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

కూరగాయల ధరలకు రెక్కలు!

ప్రజాశక్తి - పాలకొల్లు

జిల్లాలో వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో కాయగూరల ధరలకు రెక్కలొచ్చాయి. దాదాపు అన్ని కాయగూరల ధరలూ పెరిగాయని, అయినా నాణ్యమైన కాయగూరలు లభ్యం కావడం లేదని వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. బీరకాయ, వంకాయ, దొండకాయ, బెండకాయ, క్యాబేజీ కిలో రూ.30 ఉండగా ప్రస్తుతం రూ.60లకు పైగా ఉన్నాయి. మునక్కాడ, మామిడి కాయ ఒకటి రూ.10 నుంచి రూ.20 వరకూ అమ్ముతున్నారు. మిర్చి కిలో రూ.40 నుంచి రూ.120లకు పెరిగింది. ఇంకా ధరలు పెరుగుతాయని వాపారులు చెబుతున్నారు. క్యారెట్, కొత్తిమీర, బీట్ రూట్ ధరలు పెరిగాయి. నిన్నటి వరకు రూ.10 అమ్మిన ఆనపకాయ ఒకటి ప్రస్తుతం రూ.20 నుంచి రూ.40లకు విక్రయిస్తున్నారు. మరో నెల రోజుల పాటు ధరలు ఇంకా పెరుగుతాయని వర్తకులు చెబుతున్నారు.

విక్రయానికి సిద్ధంగా ఉన్న కూరగాయలు

పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - పెనుమంట్ర

గుంటూరులోని ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఎడిఆర్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.భరతలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వ వ్యవసాయ పాలిటెక్నిక్‌లు, విశ్వవిద్యాలయ గుర్తింపు పొందిన ప్రయివేటు పాలిటెక్నిక్‌లో సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అడ్మిషన్ ప్రక్రియకు సంబంధించిన అన్ని వివరాలూ ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం వెబ్‌సైట్‌లో ఇచ్చినట్లు తెలిపారు. ఇతర వివరాల కోసం విశ్వవిద్యాలయం వారి వెబ్‌సైట్ లేదా కార్యాలయ పని వేళల్లో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం లేదా వ్యవసాయ పాలిటెక్నిక్‌లో సంప్రదించాలని తెలిపారు. http://www.angrau.ac.in ఈ నెల 14 నుంచి 30వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

దాత సహకారంతో విద్యాలయాల అభివృద్ధి

గణపవరం:విద్యాలయానికి ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు దానికి దాతల సహకారం ఉంటే మరింత అభివృద్ధి చెందుతాయని గణపవరం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి తెలిపారు. పుచ్చకాయల రాజేశ్వరమ్మ శేషమ్మ ట్రస్ట్ ఛైర్మన్ పుచ్చకాయ బ్రహ్మాజీ సోమవారం కాలేజీకి 40 వేల రూపాయల విలువ చేసే బ్లూస్టార్, 80 లీటర్ల కెపాసిటీ గల వాటర్ కూలర్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నేటి విద్యార్థుల చేతుల్లో ఉందన్నారు. విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలు ప్రభుత్వంతోపాటు ట్రస్టు ద్వారా విద్యార్థులకు అందించడం జరుగుతుందని చెప్పారు. వేసవిలో విద్యార్థులు తీర్చడానికి ఉపయోగపడే కూలర్‌ను అందించినందుకు బ్రహ్మాజీని కాలేజీ ప్రిన్సిపల్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ వైస్ ప్రిన్సిపల్ ఇ.మధురాజు, టి.అక్కిరాజు పాల్గొన్నారు.

ఆరోగ్యపై శ్రద్ధ అవసరం

కాళ్ల:ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని వైద్య అధికారిని డాక్టర్ గోవర్ధిని అన్నారు. జువ్వలపాలెం గ్రామం అశ్వినీ సెంటర్‌లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. అనంతరం 76 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జువ్వలపాలెం ఉప సర్పంచి కఠారి లక్ష్మీపతిరాజు, కాళ్ల మండల ప్రజా పరిషత్ కోఆప్షన్ సభ్యులు గుట్టం జార్జిబెన్ హార్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జువ్వలపాలెం సచివాలయం కన్వీనర్ ఎడ్ల శ్రీనివాస్, జువ్వలపాలెం సచివాలయం కన్వీనర్ దొడ్డి శ్యామ్ సుందరి, 3వ వార్డు మెంబర్ నేరేడుబిల్లి రామలక్ష్మి పాల్గొన్నారు.

నేడు ఉచిత గుండె పరీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

స్థానిక ఏలూరు రోడ్డులోని వాసవీ కన్యకాపరమేశ్వరి సత్రంలో విజయవాడ కామినేని ఆసుపత్రి వైద్య బృందంతో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఉచిత గుండె పరీక్షలు నిర్వహించనున్నట్లు వాసవీ వనిత క్లబ్ అధ్యక్షులు నున్న శ్రీ నాగలక్ష్మి తెలిపారు. ఇసిజి, ఇసిహెచ్‌ఒ, షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. 45 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని నాగలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఆలపాటి అచ్యుత లక్ష్మి, చీమకుర్తి రాజశేఖర్, పవన్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సమతా విద్యాసంస్థ వార్షికోత్సవం

ప్రజాశక్తి - పెనుమంట్ర

పొలమూరు అంబేద్కర్ నగర్‌లో సమతా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ 24వ వార్షికోత్సవం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ట్రస్ట్ వ్యవస్థాపకుడు తాడిపర్తి సంపత్‌రావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్యా వికాసానికి కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యఅతిథి ప్రణాళికా శాఖ జాయింట్ సెక్రటరీ దిద్దే శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉన్నత లక్ష్యం నిర్ణయించుకొని విద్యార్థులు చదివితే తప్పక గమ్యం చెరగలరన్నారు. అంబేద్కర్ వంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనంతరం పొలమూరు ఉన్నత పాఠశాలలో పదిలో ప్రతిభ కనపరచిన వారికి కేతా కృష్ణమూర్తి, సరస్వతి దంపతుల జ్ఞాపకార్థం కేతా రామకృష్ణ ఆర్థిక సహకారంతో మెమెంటో, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బంగా రాజశేఖర్, పత్తుల మోహనరావు, దిద్దే చంద్ర శేఖర్, విల్లూరి బన్ను, తాడిపర్తి కిషోర్, వడ్లమూడి రాబర్ట్, విద్యార్థులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ జెడ్‌పి స్కూల్ హెచ్‌ఎంగా గోపాలకృష్ణంరాజు

ప్రజాశక్తి - మొగల్తూరు

ముత్యాలపల్లి గ్రామంలోని బండి ముత్యాలమ్మ జెడ్‌పి ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులుగా కెవిఎస్ గోపాలకష్ణంరాజు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన జివి సూర్యనారాయణ పెనుమంట్ర మండలం ఎంఇఒ-2గా బదిలీ అయ్యారు.

ప్రతి కుటుంబానికీ ప్రభుత్వ సేవలు : జెసి

భీమవరం :ప్రభుత్వ సేవలు పూర్తి స్థాయిలో ప్రతి కుటుంబానికీ అందిచడమే జగనన్న సురక్ష ముఖ్యోద్దేశమని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్‌సుందర్ రెడ్డి అన్నారు. సోమవరం జిల్లా కలెక్టరేట్లో జగనన్న సురక్ష కార్యక్రమంపై నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, పురపాలక సంఘం కమిషనర్లు, ఎంపిడిఒలతో జెసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది రకాల సేవలు ఉచితంగా అందించడమే జగనన్న సురక్ష ప్రధాన లక్ష్యం అన్నారు. కులం, ఆదాయం, పుట్టిన తేదీ, మరణం, వివాహం, ఇ-పాస్ బుక్, తదితర ధ్రువీకరణ పత్రాలు ఉంచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. జులై 1వ తేదీ నుంచి ప్రతి సచివాలయం పరిధిలో సచివాలయం, వాలంటీర్లు కలిసి తహశీల్దార్ ఒక కమిటీ, ఎంపిడిఒ కమిటీలు ప్రతి కుటుంబాన్నీ కలవాలన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ డివిజన్ అధికారి దాసి రాజు, డిఎల్‌డిఒ కెసిహెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

తాడేపల్లిగూడెం:యువత మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని దేవి ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు మల్లిపూడి మిత్ర తెలిపారు. సోమవారం 6వ వార్డు సచివాలయం వద్ద మద్యం, మత్తు పదార్థాలు - వాటి దుష్పరిణామాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ టి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ పరిపాలనా కార్యదర్శి ఎ.మధు, సిబ్బంది పాల్గొన్నారు.

అమర్‌నాథ్ మృతికి కారకులను శిక్షించాలి

తాడేపల్లిగూడెం:చెరుకుపల్లి మండలం రాజోలు ఉప్పలవారిపాలెంలో తన సోదరితో అసభ్యకరంగా ప్రవర్తించిన వారిని అడ్డుకున్నందుకు విద్యార్థి ఉప్పల అమర్‌నాథ్‌ను భయంకరంగా హింసించి కర్రలతో కొట్టి పెట్రోల్ పోసి తగలబెట్టడం దుర్మార్గమైన చర్య అని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, జనసేన పట్టణ కమిటీ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ మాట్లాడారు. ఉప్పల అమర్నాథ్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ జనసేన అండగా ఉండి పోరాడుతుందన్నారు. అనంతరం సోమవారం సాయంత్రం కొవ్వొతులతో నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అడబాల నారాయణమూర్తి, పి.వెంకటరామయ్య, ఎం.రాజేంద్రప్రసాద్, కేశవట్ల విజయ్, బయనపాలేపు ముఖేష్, అత్తిలి బాబి పాల్గొన్నారు.

చైతన్య రథయాత్ర ద్విగ్విజయంగా నిర్వహిస్తాం

కాళ్ల:భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్రను దిగ్విజయంగా నిర్వహిస్తామని ఉండి మాజీ ఎంఎల్ఎ వేటుకూరి వెంకట శివరామరాజు సోమవారం తెలిపారు. మంగళగిరిలో టిడిపి కార్యాలయంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర అనే అంశంపై సమావేశం జరిగిందన్నారు. ఈ సమావేశంలో శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, మాజీ ఎంపీ మాగంటి బాబు, మాజీ ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారని తెలిపారు.

మొగల్తూరు ఎంఇఒగా శామ్యూల్ జాన్

మొగల్తూరు:మొగల్తూరు మండల ఎంఇఒగా యు.శామ్యూల్ జాన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. మండలంలోని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక, హాజరు శాతం, ఉత్తీర్ణతా శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులను సమన్వయం చేసుకొని కృషి చేస్తామన్నారు. నరసాపురం, చిత్తవరంలో ఉన్న జెడ్పి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై మొగల్తూరు ఎంఇఒగా బాధ్యతలు చేపట్టానన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - పాలకొల్లు

స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు యడ్ల శివాజీ అధ్యక్షతన ఎపిసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు బాబ్జి పిలుపు మేరకు కాంగ్రెస్ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక క్షీరా రామలింగేశ్వర దేవస్థానం వద్ద నిరుపేదలకు భోజనం పొట్లాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోనం వెంకట్రావు, వర్ధనపు కాసు, షేక్ మహబూబా జానీ, కొలుకులూరి అర్జున్‌రావు, వై.నామగిరి పాల్గొన్నారు.

ఉండి : భావి భారత ప్రధానిగా కచ్చితంగా రాహుల్ గాంధీ అవుతారని నరసాపురం మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం రాహుల్ గాంధీ 54వ పుట్టినరోజు వేడుకలు ఉండి మెయిన్ సెంటర్లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశ్న వెంకట గోపాలకృష్ణరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనుమూరి బాపిరాజు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కనుమూరి బాపిరాజు మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర దిగ్విజయంగా ముగిసిందన్నారు. అనంతరం కేక్‌కట్ చేసి పండ్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంకెం సీతారాం, వారాడ కొండలరావు, బొర్రా పార్థ, సోము నాగ కేశవ బాబు, చింతా ఆదిశేషు, సోడదాసి గంగయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

చింతపర్రు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి చిట్టూరి కనకలక్ష్మి హాజరయ్యారు. పదో తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన వీరదేవి శ్రీప్రవీణ్‌కు రూ.3000, సర్టిఫికెట్, మెడల్ అందజేశారు. రెండో ర్యాంకు సాధించిన వాస షణ్ముఖ ఆనంద్‌కు రూ.2000, సర్టిఫికెట్, మూడో ర్యాంకు సాధించిన తాళ్ల శివ పార్వతి మల్లేశ్వరికి రూ.వెయ్యి, సర్టిఫికెట్, మెడల్ అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి కనకలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా చదివి మంచి ర్యాంకులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గుమ్మాపు పెద్దిరాజు, ఉపసర్పంచి బి.రాజు, ప్రధానోపాధ్యాయులు రామారావు, విద్యా కమిటీ ఛైర్మన్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వీరవాసరం : గతంలో ఏ ప్రభుత్వమూ కేటాయించని విధంగా విద్యాభివృద్ధికి వైసిపి ప్రభుత్వం పాటుపడుతోందని సర్పంచి చికిలే మంగతాయారు అన్నారు. ఆణిముత్యాలు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాన్ని సోమవారం వీరవాసరం ఎంఆర్‌కె జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు శనివారపు ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ప్రతి విద్యార్థీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పదిలో స్కూల్ టాపర్‌లుగా నిలిచిన చెలపాటి మాధురి, చిగురుపాటి లలిత హెప్సిబా, కాకి యజ్ఞశ్రీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల కింద నగదు, మెడల్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ చుండూరి మునలయ్య, ఎంపిటిసిలు వీరవల్లి ఉషా, బోను జోత్స్నదేవి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నరసాపురం టౌన్ : లెనిన్ హైస్కూల్, టేలర్‌పేట హై స్కూల్, కొత్తపల్లి సుబ్బారాయుడు హైస్కూల్లో సోమవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పదిలో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులకు అవార్డులు, నగదు పురస్కారాలను మున్సిపల్ ఛైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకట రమణ జయరాజు, వైస్ ఛైర్ పర్సన్ కామన నాగిని బుజ్జి, వైస్ ఛైర్ పర్సన్ కొత్తపల్లి భుజంగరాయులు, 12వ వార్డు కౌన్సిలర్ సఖినేటిపల్లి ఉమా మహేశ్వరరావు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూలు సిబ్బంది పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: స్థానిక పాతూరు సంజీవనగర్ మున్సిపల్ హైస్కూల్లో సోమవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు జగనన్న ఆణిముత్యాలుగా ఎంపికైన టెన్త్ విద్యార్థులకు సర్టిఫికెట్‌తో పాటు నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.బ్రహ్మం, పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లీకేజీలను అరికట్టేందుకు స్పెషల్ డ్రైవ్ : కమిషనర్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పట్టణంలో రక్షిత మంచినీటి సరఫరాలో లీకేజీలు అరికట్టేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ తెలిపారు. స్థానిక 31వ వార్డు మెయిన్ రోడ్డు డాక్టర్ వెంకటరత్నం హాస్పిటల్ ప్రాంతాల్లో సోమవారం మెయిన్ పైప్‌లైన్ల మరమ్మతు పనులను కమిషనర్ శామ్యూల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆదేశాల మేరకు పురపాలక సంఘం పరిధిలో తాగునీటి సరఫరా పైపులైన్లు లీకేజీలు అరికట్టేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. లీకేజీల వల్ల శివారు ప్రాంతాలకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఇటీవల మంత్రి నిర్వహించిన సమీక్ష సమావేశంలో లీకేజీలు అరికట్టేందుకు అవసరమైన పనులు చేపట్టాలని మంత్రి ఆదేశించారన్నారు. పట్టణమంతా మెయిన్ పైప్ లైన్లు సబ్ పైప్ లైన్లు ఇంటింటికి మంచినీరు సరఫరా చేసే పైపులైన్లు లీకేజీలు గుర్తించి వాటిని అరికట్టేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. ఒకవేళ ఎక్కడైనా లీకేజీలు ఉన్నట్లు ప్రజలు గుర్తిస్తే తక్షణం తమ దృష్టికి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్ శామ్యూల్ విజ్ఞప్తి చేశారు.

22న పాలకొల్లుకు కేంద్ర మంత్రి రాక

ప్రజాశక్తి - పాలకొల్లు

ఈ నెల 22న పాలకొల్లులో బిజెపి నిర్వహిస్తున్న బహిరంగ సభకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి భారతీ ప్రవీణ్‌పవర్ పాల్గొనున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు నారిన తాతాజీ చెప్పారు. పాలకొల్లులో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చించినాడలో దళితుల భూముల్లో వైసిపి నేతలు దౌర్జన్యంగా మట్టి తవ్వకాల సమస్యను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. పోరాటం చేస్తున్న దళితులకు తమ పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కోమటి రవి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి యర్రంశెట్టి పద్మారావు, పట్టణ అధ్యక్షులు జక్కంపూడి కుమార్, కార్యదర్శి కొల్లి ప్రసాద్, బోడా కనకరాజు పాల్గొన్నారు.

శేషయ్యకు జనసేన పరామర్శ

ప్రజాశక్తి - పాలకోడేరు

మైప గ్రామానికి చెందిన జనసేన గ్రామ కార్యదర్శి శేషయ్య ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో జనసేన ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు, పాలకోడేరు మండల అధ్యక్షులు జి.నానాజీలు శేషయ్యను సోమవారం పరామర్శించారు. అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట మండల ప్రధాన కార్యదర్శి రావూరి సునీల్, గరగపర్రు నాయుకులు నరేష్ ఉన్నారు.

నాణ్యమైన బ్యాగులను పంపిణీ చేయాలి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

జగనన్న విద్యా కానుకలో బాగంగా నాణ్యమైన బ్యాగులనే విద్యార్థులకు పంపిణీ చేయాలని, నాడు-నేడు పనులు త్వరగా పూర్తి చేసి పాఠశాలల్లో తరగతులు నిర్వహించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుందర్, టి.అప్పలస్వామి డిమాండ్ చేశారు. సోమవారం. ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఎల్‌ఒ అప్పారావుకు ఎఐఎస్‌ఎఫ్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అప్పలస్వామి, సుందర్ మాట్లాడుతూ జిల్లాలో పాఠశాలల్లో విద్యార్థులకు ఇస్తున్న జగనన్న విద్యా కానుకలో భాగంగా బ్యాగ్‌లు అక్కడక్కడా దారాలు ఊడిపోతున్నాయని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ నాయకులు ఎన్.మనిదీప్, యు.మురళి, పి.కుమార్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, KATAM ROSE MARY, W/O. KATAM EMMANUAL, D.NO. 16-2-18/11, WEAVERS COLONY, RUSTUMBADA, NARASA PURAM -534275, W.G.DT. A.P. I HAVE CHANGED MY NAME FROM ROSE MARINE ANTION ETTE AMARA (OLD NAME) TO KATAM ROSE MARY (NEW NAME) HENCE AFTER ALL MY DOCUMENTS AND CORRE-SPONDENCE WILL BE COUNTI NUE WITH MY NEW NAME KATAM ROSE MARY

ఒరిజినల్ దస్తావేజు పోయినది

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, వడ్లమాను గ్రామానికి చెందిన కుప్పాల పాపారావు గారి కుమారుడు కుప్పాల శ్రీనివాసరావు మరియు వారి సోదరుల ఉమ్మడి ఆస్తికి సంబంధించి తాడేపల్లి గ్రామంలోని ఆర్.యస్.నెం. 48లో య.0-72 సెంట్లు భూమికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు (నెం.29/1986) పోయినది. ఆచూకీ తెలిసిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలియపర్చగలరు.

కుప్పాల శ్రీనివాసరావు
తండ్రి: పాపారావు, వడ్లమాను గ్రామం,
ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.
సెల్: 63013 73358

ప్రకటన
మహారాజశ్రీ 2వ అడిషనల్ జిల్లా జడ్జి ఏలూరు వారి కోర్టు
A.S.No. 150/2019

బిట్వీన్:
శ్రీమతి తూతిక లక్ష్మి ...అప్పిలెంటు
మరియు
శ్రీమతి దాసరి కనకరత్నం వగైరా ...రెస్పాండెంట్లు

టు: ఆర్-1:
శ్రీమతి దాసరి కనకరత్నం, భర్త: లేటు బాబూరావు, డో.నెం. 6-224/2, చాటపర్రు రోడ్డు, వెంకటాపురం, ఏలూరు.

పై నెంబరు అప్పీలు పైన ఉదహరించిన 1వ రెస్పాండెంటు హాజరు నిమిత్తం ది.27-07-2023వ తేదీకి వాయిదా వేసినారు. కావున 1వ రెస్పాండెంటు వాయిదా రోజుఏ **ది.27-07-2023వ తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు కావలెను.** లేని ఎడల 1వ రెస్పాండెంటు పరోక్షంలో అప్పీలు తీర్మానించబడును.

బి.గౌరీశంకర్
శ్రీమతి ఎ.శోభారాణి
అడ్వకేట్స్, పవర్ పేట,
ఏలూరు. సెల్: 74162 36226

MUNICIPAL CORPORATION, ELURU

e-PROCUREMENT TENDER NOTICE No: 136-143/GGMP - Mpl. Funds, GGMP-Grant & General/2023-24, Dated. 19-6-2023

The Commissioner, Municipal Corporation, Eluru invites tenders from interested, eligible bidders for **"Construction of CC Roads & Drain, Construction of Toilets, Manufacturing Supply and Delivery of Push Carts, Providing of Illumination for Walking Track, Providing New Bore Well and Supply of Man Mazdoor in parks at various places in Municipal Corporation, Eluru"** Total No of works is **8** with an amount of Rs. **47.98** Lakhs.

Tender schedules are available on e-procurement market place from 21-06-2023. Last date of receipt of tenders is 26-06-2023. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner, Municipal Corporation, Eluru, Eluru District (Phone / Fax: 08812 - 245990).

Sd/- **COMMISSIONER**
MUNICIPAL CORPORATION, ELURU